# కార్యకారి న్యాయాధీశుల చట్టము, 1867

## (1867 లోని 16వ చట్టము)

కొన్ని న్యాయిక పదవులకు కార్యకారి నియామకములను చేయుటకు ప్రాధికారము నొసగుటకైన చట్టము.

(1వ మార్చి 1867)

కొన్ని న్యాయస్థానములకు న్యాయాధీశులను నియామకము చేయుటకు భారత గవర్నర్ జనరల్ ఇన్ కౌన్సిలు లేక సందర్భానుసారముగ, స్థానిక ప్రభుత్వము వివిధ అనుశాసనముల ద్వారా అధికారమును పొంది యున్నందునను, అట్టి న్యాయాధీశులుగ తాత్కాలికముగా వ్యవహరించుటకు వ్యక్తులను నియమించుటకు అధికారము కలదా అను విషయము సందేహాస్పదమైనందునను, అట్టి సందేహములను తొలగించుట సముచితమైనందునను, ఇందు మూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది:

కార్యకారి న్యాయాధీశులను నియమించు అధికారము.

1. కేంద్ర ప్రభుత్వము లేక, సందర్భానుసారముగ, రాజ్యప్రభుత్వము ఏదేని న్యాయస్థానమునకు న్యాయాధీశుని నియమించుటకు ఏదేని చట్టము లేక వినియమము క్రింద అధికారము కలిగియున్న ప్రతి సందర్భములోను, అట్టి అధికారమువందు అట్టి న్యాయస్థానము యొక్క స్థాయీ న్యాయాధీశునిగ నియమింపబడుటకు అర్హుడైన ఎవరేని వ్యక్తిని, కేంద్ర ప్రభుత్వము లేక, సందర్భాను సారముగ, రాజ్య ప్రభుత్వము, ఆదేశముద్వారా నియతపరచు కాలము వరకు ఆ న్యాయస్థానము యొక్క న్యాయాధీశుడుగా వ్యవహరించుటకై నియమించుటకు అధికారము చేరియున్నట్లు భావించవలెను. అట్టి ఏదేని న్యాయస్థానము యొక్కన్యాయాధీశుడుగా తాత్కాలికముగా వ్యవహరించుటకై అట్లు నియమింపబడిన ప్రతి వ్యక్తియు, ఆ న్యాయస్థాన స్థాయీ న్యాయాధీశుడుగా నియమింపబడియుండినచో అతడు ఏ అధికారములను కలిగి యుండెడివాడో మరియు ఏ కర్తవ్యములను పాలించవలసి యుండెడివాడో ఆ అధికారములను కలిగియుండవలెను మరియు ఆ కర్తవ్యములను పాలించవలెను.

ఈ చట్టము యొక్క పరిచ్ఛేదము 1 వంటి ఖండమును కలిగి యున్నట్లు కొన్ని అనుశాసనములు అన్వయింపబడుట.

2. అట్టి ప్రతి చట్టమును ప్రతి వినియమమును ఈ చట్టము యొక్క 1వ పరిచ్ఛేదములోని తాత్పర్యము నిచ్చు లేక అట్టి ప్రభావము గల విశిష్ట ఖండమును కలిగి యున్నట్లు అన్వయించవలెను.